నాటు తుపాకీతో వ్యక్తి అరెస్ట్

కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు : సీఐ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని అరిగిపాలేం గ్రామానికి చెందిన గాలి శ్రీను అనే వ్యక్తి గుడివాడ సమీపంలోని కొండ గుళ్ల దగ్గర నాటుతుపాకీతో తిరుగు తుండగా గురువారం వల్లంపూడి ఎస్ఐ కే.రాజేష్ తన సిబ్బంది పట్టుకోని అరెస్టు చేయగా శుక్రవారం శృంగవరపుకోట సీ.ఐ సింహాద్రినాయుడు కేసునమోదు చేసి రిమాండ్కు తరలించారు. గాలి శ్రీను దగ్గర నాటు తుపాకీతో పాటు తుపాకికీ వినియోగించే సీసపు గుళ్ల సురాకారం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.తదుపరి దర్యాప్తు సీఐ సింహాద్రినాయుడు చేపడతారన్నారు. సంఘటనలో వల్లంపూడి, ఎస్. కే.ఆర్ పురం వీఆర్ఓలు బాల భాస్కర్,రామ అప్పారావు వల్లంపూడి పోలీస్ సిబ్బంది కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్ల నమోదుపై సమీక్ష

విశాలాంధ్ర-గజపతినగరం: పార్లమెంట్ పార్టీ నుండి పట్ట భద్రుల ఎన్నికకు సంబంధించి పరిశీలకులుగా నియమితులైన పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి కనకల మురళీమోహన్ గజపతినగరం విచ్చేసి మండలంలో టీడీపీ నాయకులు చేస్తున్న ఓట్ల నమోదు కోసం శుక్రవారం తెలుసుకున్నారు. ఈనెల 7 వరకు సమయం ఉంది కాబట్టి ఇంకా ఓటర్ లగ నమోదు కాని వారు నమోదు అయ్యేలా చర్యలు చేసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని కావున తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని చిన్ని కుమారి లక్ష్మి గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి బందారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు, కోరాడ కృష్ణ,రాష్ట్ర రైతు కార్యదర్శి బంగారు నాయుడు, కస్టర్ ఇంచార్జ్ వివి ప్రదీప్ కుమార్ పట్నాన శీను, పోలినాయుడు బంగారు నాయుడు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ యూనిట్ ఏర్పాటుకు అనువైన వాతావరణం: కల్నల్



విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యాలయం లో ఎన్.సి.సి యూనిట్ ఏర్పాటు చేయడానికి అనువైన వాతావరణం ఉందని కల్నల్ మండల్ స్పష్టం చేశారు. శుక్రవారం కల్నల్ మండల్ ఆధ్వర్యంలో ఆర్మీ అధికారుల బృందం యూనివర్సిటీని సందర్శించారు. ఇక్కడ ఎన్.సి.సి 'బి', సి ' సర్టిఫికెట్ విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు అనువైన వాతావరణం వుందా? లేదా? అనే విషయాన్ని పరిలించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏయే కోర్సులు నిర్వహిస్తున్నదీ వివరించారు. నైపుణ్య శిక్షణలో సెంచూరియన్ ముందంజలో ఉందన్నారు. ఎన్.సి.సి విద్యార్థులకు సాధారణ శిక్షణతో పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్, గుర్రపు స్వారీ తదితర శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. దానికి కల్నల్ మండల్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి ఎస్ వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్. వర్మ తదితరులు పాల్గొన్నారు.

సంత ను పరిశీలించిన మోనటరింగ్ టీమ్



విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలం అల్లాడపాలెం సంతలో లంపి చర్మవ్యాధులు వచ్చుచున్నందున ఎవరు పశువులను తీసుకు రాకూ డదని, పోలతిన్ కవర్లు వాడారాదని వ్యాపారులకు అవగా హన కల్పించారు.అనంతరం సంత మోనటరింగ్ కమిటీ సమా వేశం నిర్వహించడం అయింది. సమావేశంనకు రెవెన్యూ డిపార్ట్మెంట్లు, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి హెడ్ కానిస్టేబుల్, పంచా యతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, సంత యాజమాన్యం హాజరు అయినారు.

మహిళల మనసుదోచే చేనేత వస్త్ర ప్రదర్శన

- విరివిగా కొందాం ... నేతన్నకు చేయూత నిద్దాం
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర హ్యాండ్ లూం ఎక్స్పో ను శుక్రవారం రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎం.ఎల్.సి డా. సురేష్ బాబు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి తదితరులు ప్రారంభించారు. స్థానిక మేసోనిక్ టెంపుల్‌లో 60 స్టాల్స్‌లో ధర్మవరం, వెంకట గిరి, మంగళగిరి, చీరాల, మచిలీపట్నం, కడప, నారాయణ్ పేట, ఉప్పడ, పోచంపల్లి సిద్ధిపేట కాటన్, పెద్దాపురం, కుప్పడం, వరంగల్ డర్రీన్, పొందూరు ఖాదీ, పార్వతీపురం, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్, జైపూర్, ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన బెడ్ షీట్స్, డోర్ మాట్స్, ఫ్లోర్ మాట్స్ తదితర వస్త్ర సామాగ్రి సరసమైన ధరలకే అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ చేనేత కార్మికులలో ఉత్సాహాన్ని నింపి, వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి ఎక్స్పో లు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని చేనేత సంఘాలను ఆహ్వానించి ఉచితంగా వారికీ స్టాల్స్ ను ఏర్పాటు చేసి రెండు వారాలు పాటు వారి ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఖద్దరుకు ప్రాముఖ్యం ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుందని, చేనేతలు హుందాను పెంచుతాయని అన్నారు. 20 శాతం వరకు ఇతర రాష్ట్రాల వారికీ కూడా కేటాయించడం వలన బయట రాష్ట్రాల వారికీ కూడా లబ్ది చేకూరుతుందని అన్నారు. 50 ఏళ్ళు దాటిన వారికి పించన్, నేతన్న నేస్తం పధకం క్రింద ఆర్థిక సహకారం అందిస్తు ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ నెల 17వ తేదీ వరకు సెలవు రోజుల్లో కూడా ప్రదర్శన ఉంటుందని చేనేత జౌళి శాఖ అధికారి మురళీ కృష్ణ తెలిపారు. సుమారు 60 లక్షల వరకు విక్రయాలు జరగవచ్చని అంచనా వేస్తున్నామని, మన్నిక గల వస్త్రాలు , మగ్గం ధరలకే విక్రయించడం జరుగుతుందని, అన్ని వయసుల వారికీ, అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని ఏ.డి. తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాన్ని మున్సిపల్ ఛైర్మెన్ మురళీకృష్ణారావు శంకుస్థాపన



విశాలాంధ్ర-బొబ్బిలి: పురపాలక సంఘ పరిధిలో 11 వార్డు గొల్లపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణరావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించకపోతే ఈగలు, పురుగుల ద్వారా విసర్జిత మలం నీటిలోనికి, ఆహారంలోకి చేరి తద్వారా నోటిలోనికి చేరి అంటువ్యాధులు వ్యాపిస్తాయి. దీని వల్ల వచ్చే జబ్బులైన టైఫాయిడ్, కలరా, అతిసార, కామెర్లు వంటి వ్యాధుల్ని అరికట్టలేం. దీనికి ఏకైక పరిష్కారం వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం మాత్రమే. అందుచేత నూటికి నూరుమంది మరుగుదొడ్లు ఉండాల్సిందే అని పరిసరాల పరిశుభ్రతే మన తొలిప్రాధాన్యం కావాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు గొలగాని రమాదేవి, చెలికాని మురళీకృష్ణరావు, కోపేషన్ మెంబర్ తెర్లి సత్యారావు, వైసిపి కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

కోమటిపల్లి ఉపసర్పంచ్ టీడీపీలో చేరిక



విశాలాంధ్ర :దత్తిరాజేరు : మండలం పరిధిలో గల కోమటిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వసంత శ్రీనివాసరావు శుక్రవారం టిడిపి లో చేరారు. గజపతినగరం నియోజకవర్గం వర్గం తెదేపా ఇన్చార్జి డాక్టర్ కే ఏ నాయుడు విజయనగరంలో పార్టీ కార్యాలయం లో పార్టీ కండువావేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ (కువైట్ రామ్) శీర రామారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బ్లాక్ ప్రింటింగ్ పై నిరుద్యోగ మహిళలకు శిక్షణ



విశాలాంధ్ర-గుర్ల: బ్లాక్ ప్రింటింగ్ పై 14 రోజుల పాటు 30 మంది ఎస్‌హెచ్‌జీ మహిళలకు శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి విజయనగరం జిల్లా నాబార్డ్ డిస్ట్రిక్ట్ డవలప్‌మెంట్ మేనేజర్ నాగార్జున హాజరయ్యారు.విజయనగరం రూరల్ గుర్ల లిఖి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైక్రో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద ఈ కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగ మహిళలకు ఈ ట్రైనింగ్ చాలా అవసరమన్నారు. అందులో భాగంగా గుర్ల గ్రామంలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటుచేసిన బ్లాక్ ప్రింటింగ్ లో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ దీనిని మంచి అవకాశంగా తీసుకుని మహిళలు రెండువారాల పాటు జరిగే ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్లాక్ ప్రింటింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు సొంతంగా యూనిట్స్ స్థాపించుకునేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ సొంత యూనిట్లు స్థాపనకు బ్యాంక్ సహకారం అందిస్తామన్నారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ రవణమ్మ ప్రసాదు ఎంపిటిసి సీతారాం, శ్రీలిఖి వుమెన్ వెల్ఫేర్ సంస్థ కార్యదర్శి జి.మాధవి, తదితరులు పాల్గొన్నారు.

జమ్ము పాఠశాలకు జాతీయ పురస్కారం జిల్లాకే గర్వకారణం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జమ్ము ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ జాతీయ పురస్కారం లభించడం జిల్లాకే గర్వకారణమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏకైక పాఠశాలగా జమ్ము పాఠశాల జాతీయ అవార్డు కు ఎంపికయ్యింది. ఈ మేరకు శుక్రవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జమ్ము పాఠశాలను సందర్శించారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల ఆవరణ అంతా కలియతిరిగి జాతీయ అవార్డునకు ఎంపిక కావడానికి గల అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమైన వసతులు గూర్చి ఆరా తీశారు. పాఠశాల ఉపాధ్యాయులకు శాలువులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే జమ్ములో పాఠశాల ఏర్పాటు అయిందన్నారు. నాటి నుండి అభివృద్ధి చెందుతూ నేడు జాతీయస్థాయి అవార్డు పొందడం విశేషం అన్నారు. ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పాఠశాల అదనపు భవన నిర్మాణానికి, ప్రహరీ గోడ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల జాతీయస్థాయి అవార్డు లభించేందుకు అన్ని అంశాలను పొందుపరిచిన హెచ్‌ఎం రామ్మోహన్‌రావు అభినందనీయులన్నారు. ఇదేస్ఫూర్తితో మరిన్ని పాఠశాలలకు జాతీయ స్థాయి గుర్తింపురావాలని ఆకాంక్షను వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో సంపూర్ణ మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపేట వేసారన్నారు. పేద ప్రజలకు విద్యను అందుబాటులోకి తెచ్చేవిధంగా అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. సంపూర్ణ పౌష్టికాహారం అందించే దిశగా మధ్యాహ్న భోజన పథకంలో సమూలమార్పులు తీసుకొచ్చారన్నారు. నగరంలోని కొత్తపేటలో ఉన్న ప్రాథమిక పాఠశాల అత్యాధునిక హంగులతో స్థానిక కార్పొరేటర్ ఎస్.వి.వి రాజేష్ కృషితో తీర్చిదిద్దబడిందన్నారు. హయగ్రీవ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో తన సొంతనిధులతో పాఠశాలను నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. శాసన మండలి సభ్యులు సురేష్‌బాబు మాట్లాడుతూ జమ్ము పాఠశాల జాతీయ అవార్డు లభించినందుకు అభినందిస్తూ పాఠశాలకు అవసరమైన లైట్లు, ఫ్యాన్లు, ఇతర సామాగ్రి అంది స్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్‌వివి రాజేష్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగార నాయుడు, ఏఎంసి ఛైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ ఆల్తి సత్య కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఎంఈఓ రాజు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు భద్రత కల్పించాలి



విశాలాంధ్ర-భోగాపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భద్రత గురించి ఆందోళన చెబుతున్నామని, ప్రజల మధ్యకు పవన్ ను రానీయకుండా చేసేందుకే ఇదంతా చేస్తున్నారని నెల్లిమర్ల నియోజక నాయకురాలు లోకం మాధవి అన్నారు. గత రెండు వారాలుగా పవన్ కళ్యాణ్ పార్టీ కార్యాలయం చుట్టూ కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్టు బయటపడిందని, విశాఖలో పవన్ కళ్యాణ్‌ను చాలా ఇబ్బంది పెట్టారన్నారు. ఇటీవల ఆయనపై రెక్కీ నిర్వహించడం పలు అనుమానాలు బలపరుస్తున్నాయన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ విషయంలో కల్పించుకొని కేంద్ర బలగాలతో కూడిన భద్రతను కల్పించాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

.నీళ్ల ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో గురువారం పనుకువలన గ్రామపంచాయతీ మధుర గ్రామం సోమిదవలస గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పని ప్రారంబించారు. కార్యక్రమంలో సర్పంచ్ చందక సత్యనా రాయణ, ఎంపీటీసీ సభ్యులు గిరి మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, గ్రామ పెద్దలు, వార్డు మెంబెర్స్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

విద్యతోనే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విద్యతోనే కుటుంబాలు తద్వారా గ్రామాలభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు అన్నారు. మండలంలోని వీరనా రాయణం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలనతో విద్యను అభ్యసించాలని సూచించారు. చదువులో పోటీ తత్వం అలవాటు చేసుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్పొరేట్ స్కూళ్ళను తలదన్నే విధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదనే సదుద్దేశంతో నాడు-నేడు పథకం ద్వారా అన్నిరకాల వసతులు ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు వెంట ఎస్.కోట ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్పీటీసీ మమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ ఎమ్.సరోజిని, ఎంపీటీసీ బి.లక్ష్మి, మాజీ ఎంపిటీసి బోజంకి గోవింద్, నాయకులు ఎమ్.స్వామి నాయుడు, రమేష్, స్థానిక పెద్దలు, హెచ్‌ఎం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ పి ఎల్ క్రికెట్ విజేత బొబ్బిలి టైగర్స్



విశాలాంధ్ర-బొబ్బిలి: క్రికెట్ ఫర్ రోటరీ ఫౌండేషన్ నిర్వహించే రోటరీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ పోటీలు రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3020లో ఉన్న రోటరీ రోటరీ క్లబ్స్ మధ్యన నిర్వహిస్తున్నారు.మొత్తం 46 క్లబ్స్ ఈ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్నాయి. దీనిలో భాగం గా అధ్యక్షులు జెసి రాజు ఆద్వర్యంలో తూముల కార్తీక్ టీం కేప్టిన్ గా రోటరీ క్లబ్ ఆఫ్ బొబ్బిలి టైగర్స్ 12 మంది క్రికెట్ క్రీడాకారులతో రోటరీ ప్రీమియం లీగ్ పోటిలలో పాల్గొని ఐదు రోటరీ క్లబ్ టీమ్సితో తలపడి (వైజాగ్ కపుల్స్, వైజాగ్ సెంట్రల్, వైజాగ్ మెట్రో, ఆర్‌సివి లెజెండ్స్, విజేతగా నిలిచి ఛాంపియన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ భాస్కరరామ్ ఆర్‌పిఎల్ ఛైర్మన్ సిఆర్ఆర్ రామ్మోహన్ బొబ్బిలి రోటరీ క్లబ్ ను ఛాంపియన్‌గా ప్రకటించి, ఆటగాళ్ళందరికి క్రికెట్‌బ్యాట్స్‌ను అందించారు. ఆర్పిఎల్ ముఖ్య అతిధితిగా వస్తున్న క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ చేతులమీదుగా 5న బహుమ తులను అందిస్తారని రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు తెలిపారు.ఈ పోటీలలో శ్రీహరి, జి.శ్రీనివాసరావు, చంద్రకిషోర్, సిహెచ్ జె.ప్రవీణ్, శ్రీనివాసన్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

'పోలీసులు నేటి సమాజంపై పాత్ర' వ్యాసరచన పోటీలో కావ్యశ్రీ కు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: జిల్లా పోలీసులు నిర్వహించిన పోలీసులు నేటి సమాజంపై పాత్ర అనే వ్యాసరచన పోటీలో మండలంలోని ఎంఆర్ నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వై కావ్య శ్రీ జిల్లా ప్రథమ స్థానమును సాధించింది. శుక్రవారం ఈ మేరకు కావ్యశ్రీ కు పార్వతీపురం రూరల్ ఏఎస్ఐ శ్యామ్‌కుమార్ ప్రశంసాపత్రంతో పాటు రూ 2000 నగదును కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్యామ్, పాఠశాల హెచ్ఎండి విజయ్‌కుమార్, పిడి తిరుపతిరావు తోపాటు ఇతర ఉపాధ్యాయులు కావ్యశ్రీ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కావ్యశ్రీ మరిన్ని విజయాలను సాధించాలని ఇలాంటి వాటికి పాఠశాల నుండి ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హెచ్‌ఎం తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యా బుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి ఎంతో మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

బేబీనాయనకు టీడీపీ నేతల పరామర్శ

విశాలాంధ్ర -సీతానగరం: బొబ్బిలి యువరాజు, మాజీ మున్సిపల్ ఛైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఆర్‌వి ఎస్ కెకె రంగారావు(బేబీ నాయన)ను శుక్రవారం పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలిచిరంజీవులు పలువురు నాయకులు పరామర్శ చేశారు. ఇటీవల బేబీనాయన మామయ్య మృతిచెందిన విషయం తెలుసుకొని వారంతా వెళ్లి పరామర్శచేసి కొంతసేపు పలుఅంశాలపై మాట్లాడారు. ఆయనతో పాటు టిడిపి నేతలు కొల్లి తిరుపతిరావు, సాలహరి గోపాల్, రౌతు వేణు గోపాలనాయుడు, గొట్టాపు వెంకటనాయుడు, బోను చంద్రమౌళి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్యార్థులకు శాశ్వత భవనాలు

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు శాశ్వత ప్రాతిపదికన నూతన అంగన్వాడి భవనాలు నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం మండలంలో పెద్దబొండపల్లి గ్రామంలో గల ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు శాశ్వత ప్రాతిపదికన నాడు-నేడు పథకం కింద రూ.22 లక్షల ఎనర్జీఎస్ నిధులతో రెండు అంగన్వాడి కేంద్రంల నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే జోగారావు చే గ్రామంలో భూమిపూజ నిర్వహించి భవనిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అంగన్వాడి కేంద్రం నిర్మాణాన్ని అనుకున్న సమయంలో పూర్తిచేసి గ్రామానికి అంకితంచేయాలని ఎమ్మెల్యే అధికారులకు, గుత్తేదారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, స్థానిక సర్పంచ్ సవరాపు తవుడమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తా

రాష్ట్ర టిట్కో ఛైర్మన్ ప్రసన్నకుమార్



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురంలో రెడ్ క్రాస్ భవనిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర టిట్కో ఛైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు చేపట్టిన .మంచుపల్లి శ్రీరాములు కి రాష్ట్ర టిట్కో ఛైర్మన్ ప్రసన్న కుమార్ అభినందిస్తూ తదుపరి వారి చేతుల మీదుగా దుశ్శాలు వాతో ఘన పౌర సన్మానం చేశారు ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నేడు పేదల నుండి సంపన్న వర్గాల వరకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడి వారికి వారి కుటుంబాలకు అండగా నిలిచే అత్యున్నత సంస్థ అయినటువంటి రెడ్ క్రాస్ సంస్థకు సుపరిచితులు, అజాత శత్రువు,మంచి స్నేహశీలి, ఎందరో విద్యార్థులకు గురువు .మంచుపల్లి శ్రీరాములు రెడ్ క్రాస్ సంస్థకు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా హర్షించదగ్గ విషయం అని మన జిల్లా కు అది ఎంతో గర్వకారణమని కొనియాడారు శ్రీరాముల్ను మాస్టర్ చేసినటువంటి పలు సామాజిక కార్యక్రమాలను గుర్తు చేసి. పార్వతీపురం లో నిర్మింన్చాదలచిన బ్లడ్ బ్యాంకు నాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు అదే విధముగా ప్రభుత్వము నుండి రెడ్ క్రాస్ సంస్థ కావలసిన ఏటువంటి సహకరమైన అందించేందుకు ఈ జిల్లా వాసిగా తన వంతు తప్పక కృషి చేసి చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి .ఎన్.బి.రావు, పెంటపాటి ముత్యాలు, చుక్క లక్ష్ము నాయుడు, తాడ్డి రమేష్, పలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు భరోసాకై రైతులకు మరొక అవకాశం

విశాలాంధ్ర-పాచిపెంట: అర్హత కలిగి ఉండి ఇప్పటిదాకా రైతు భరోసా పొందని రైతులకు ప్రభుత్వం మరొక అవకాశాన్ని కల్పించిందని అర్హులైన రైతులు అందరూ కూడా రైతు భరోసా పొందాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు పి కొనవలస రైతు భరోసా కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులు ఇప్పటిదాకా రైతు భరోసా పొందనట్లయితే రైతు భరోసా కేంద్రాలలో సరికొత్త 1బి మరియు ఆధార్ తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు మొదటి శుక్రవారం సందర్భంగా అని రైతు భరోసా కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని ఈ పంట నమోదులో తప్పులను పూర్తిగా సరిదిద్దడం జరిగిందని ఈ పంట జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని అన్నారు ప్రస్తుతం వరి పంటలో దోమపోటు ఉధృతంగా ఉందని ప్రకృతి చర్య పద్ధతుల ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా తూటి కాడ కషాయం ఎకరానికి ఎనిమిది లీటర్లు పిచికారి చేయడం ద్వారా దోమ పోటు అరికట్టవచ్చని అన్నారు. రసాయన పద్ధతులలో అప్లాడ్ లేదా చెస్ మందులను పిచికారి చేయడం ద్వారా దామపోట్టిన అరికట్టవచ్చని కాకపోతే ఈ మందులు చాలా ఖరీదైనవని అన్నారు అలాగే గిరిజన రైతులకు 90% రాయితీపై ఇతర రైతులకు 50శాతం రాయితీపై విత్తనాలను ప్రభుత్వం అందిస్తుందని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో విఎ ఎ నాగమణి రైతులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి మహిళకూ సంక్షేమ పథకాలు చేరాలి

డీఆర్‌డిఏ పీడీ కిరణ్‌కుమార్



విశాలాంధ్ర-కురుపాం: అర్హులైన ప్రతి మహిళ కూ సంక్షేమ పథకాలు అందేలా వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బంది ఉత్సాహంగా పనిచేయాలని డిఆర్డిఏ పిడి కిరణ్‌కుమార్ ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో శుక్రవారం, మండల మహిళా సమాఖ్యను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాజెక్ట్ కార్యక్రమాలపై జగనన్న తోడు, వైస్సార్ చేయూత, ఉన్నతి, స్త్రీనిది రికవరీ, ఎంఎల్ఓ సి ఓటర్ నమోదు గురించి సమీక్ష నిర్వహించారు. ఏపీఎం ఈ.వెంకట కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లాస్‌రూమ్ బేస్డ్ అసైన్‌మెంట్ ఫార్మాటివ్-1 పరీక్షలను, మధ్యాహ్న భోజనపథకాన్ని మండల విద్యా శాఖాధికారి జి సూరి దేముడు శుక్రవారంపరిశీలించారు. జగ్గు నాయుడిపేటలో 9వ, 10 తరగతుల విద్యార్థులు ఇంగ్లీష్,సోషల్ పరీక్షలు నిర్వహణను, ప్రాథమిక పాఠశాలలో ఎండిఎం నిర్వహణను పరిశీలించి తగు సలహాలు,సూచనలు తెలిపారు. రెండో పూట క్లాస్‌రూమ్ బేస్డ్ అస్సెస్మెంట్ పరీక్షలను జోగమ్మపేట బలయోగి గురుకులంలో, కస్తూరిబా గాంధీ బాలికలు విద్యాలయంలో పరీక్షలనిర్వహణను పరిశీలించారు.

ఉపాధిహామీ కూలీకి పాముకాటు



విశాలాంధ్ర -బెలగాం: పాముకాటుతో ఉపాధిహామీ కూలీ అస్వస్థతకు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సీతానగరం మండలం నూరంపేట గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో బౌండరీ ట్రెంచ్ పని చేస్తుండగా గోనికింతల గౌరమ్మ అనే కూలి (జాబ్ కార్డ్ నెంబర్ 10064, వర్క్ ఐడి 70201) చేతికి పాముకాటు వేసింది. వెంటనే ఆమెకు అక్కడ ఉండే తోటి కూలీలు ప్రథమ చికిత్స చేసి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా జిల్లా ఆసుపత్రి వైద్యులు చికిత్స అందించారు. సీతానగరం మండల ఎపిఓ నాగలక్ష్మి, సిబ్బంది వచ్చి ఆమెను పరామర్శించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు.

జనసేనాని పవన్ కల్యాణ్ కు భద్రత పెంచాలి

అదనపు ఎస్పీని కోరిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-బెలగాం : జనసేన పార్టీ వ్యవస్థాపకులు, జనసేనాని పవన్ కళ్యాణ్ కు భద్రత పెంచాలని పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్, నెయ్యిగాపుల సురేష్, మండల శరత్ బాబు, రమేష్ తదితరులు జిల్లా అదనపు ఎస్పీ దిలీప్‌కిరణ్ ను కలిసి పవన్ కళ్యాణ్ భద్రత విషయంతో పాటు, పార్వతీపురంలో జరుగుతున్న దొంగతనాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు ఉందంటూ కేంద్ర నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ కు భద్రత పెంచాలని ఎటువంటి ముప్పు లేకుండా చర్యలు చేపట్టే విధంగా జిల్లా పోలీసు ఎస్పీ కార్యాలయం ద్వారా రాష్ట్ర డిజిపికి వినతిపత్రాన్ని అందుచేస్తున్నామన్నారు. వైజాగ్ ఘటన ముందు నుండి పవన్ కళ్యాణ్ పై అరాచక శక్తులు రెక్కీ నిర్వహిస్తున్నాయని, వైజాగ్ సంఘటన తర్వాత కూడా తన నివాసం, కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించడం, కాన్వాయ్ లోకి వాహనం రావడం తదితర సంఘటన నేపథ్యంలో రాష్ట్ర పర్యటనలో తమ జనసేనాని పవన్ కళ్యాణ్ కు అవసరమైన గట్టి భద్రతను ఏర్పాటుచేయాలని కోరారు. అలాగే ఇటీవల పార్వతీపురంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయని, దీనికి ప్రజలు భయాందోళన చెందుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా అదనపు ఎస్పీ దిలీప్‌కిరణ్ మాట్లాడుతూ దొంగతనాలను అరి కట్టేందుకు నిఘా పెంచామని, ప్రత్యేక బలగాలను రప్పించామని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. దొంగలను పట్టుకునే విషయంలో దొంగతనాలు అరికట్టే విషయంలో చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఆరోపించారు.

శిశు మరణాలు నివారించాలి : డిఎంహెచ్‌ఓ



విశాలాంధ్ర-బెలగాం: శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి శిశు మరణాల నివారణ లక్ష్యంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. జిల్లా ఆసుపత్రి సమావేశ భవనంలో ఆశా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజాత శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని, ఏవైనా అనారోగ్య లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్యం అందించి అవసరమైతే చిన్న పిల్లల ఆరోగ్య అత్యవసర విభాగాలకు, నవజాత శిశువుల ప్రత్యేక పర్యవేక్షణ కేంద్రాలకు రిఫర్ చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని, పౌష్టికాహార లోపం పిల్లలలో గుర్తిస్తే వారిని ఎన్.ఆర్.సి సెంటర్లకు రిఫర్ చేయాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు నవజాత శిశువుల గృహ సందర్శన చేసి వారికిచ్చిన హెచ్.బి.ఎన్.సి కిట్లను ఉపయోగించి పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని డాక్టర్ జగన్నాథరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఇంచార్జి అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గణేష్ చైతన్య, డిపిఒ లీలారాణి, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేసుకోండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అర్హులైన గ్రాడ్యుయేట్ అభ్యర్థులు ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదును త్వరితగతిన చేసుకోవాలని ఎమ్మెల్యే జోగారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని చినభోగిలి, తామరకండి, బగ్గొం దొరవలస, గెద్దలుప్పి, కాశాపేట, లచ్చయ్యపేట గ్రామాల సచివాలయాలలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదుపైసమావేశం నిర్వహించారు. ప్రత్యేకడ్రైవ్ నిర్వహించి గడువు సమయం లోపు శతశాతం ఓట్లనమోదు పూర్తి చేయాలని బిఎల్ఓలకు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుకు దిశానిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ బలగ రవనమ్మ,జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు శ్రీరాములు నాయుడు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదుకువచ్చి స్పృహ తప్పిన నిరుద్యోగి

విశాలాంధ్ర-సీతానగరం: గ్రాడ్యుయేట్ ఓటు హక్కు నమోదుకోసం సీతానగరం ఎంపిడిఓ కార్యాలయంకు వచ్చిన ప్రైవేటు జూనియర్ కాలేజి లెక్చరర్ ఒకరు అప్లికేషన్ నింపుతూ స్పృహతప్పి పడిపోయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.వివరాలు పరిశీలిస్తే మండలంలోని కొత్తవలస గ్రామానికి చెందిన తూపురు సింహాచలం పార్వతీపురంలోని ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. శుక్రవారం తన ఒరిజినల్ సర్టిఫికేట్లు, తనభార్య కొర్లాపు సీతాలక్ష్మి సర్టిఫికేట్లును తీసుకొని ఎంపిడిఓ కార్యాలయంకువచ్చి వాటిని చూపి రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ దరఖాస్తులు తీసుకొని నింపుతుండగ స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే మండలపరిషత్ సిబ్బంది హుటాహుటిన ప్రక్కనేఉన్న ప్రభుత్వఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. వెంటనే వైద్యులు శిరీష, సిబ్బంది చికిత్స అర్ధగంటపాటుచేశారు. బీపీ ఎక్కువగా ఉండి, పెరాలసిస్ స్ట్రోక్ లక్షణాలు కనిపించగా వెంటనే పార్వతీపురం ఆసుపత్రికి తరలించడానికి 108 వాహనం కోసం 45 నిమిషాలు చూసిన రాకపోవడంతో పాటు పేషెంట్ పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో ఆటోలో అతన్ని పార్వతీపురం ఆసుపత్రి నుండి విశాఖకు తరలించారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్డి వర్మ, మండల పరిషత్ సిబ్బంది నాని, శేఖర్, ప్రసాద్, దేవిలతోపాటు ఆసుపత్రి సిబ్బంది అతనికి సపర్యలు చేశారు.

స్థానికులకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఎమ్మెల్సీ అభ్యర్థి హేమంత్ కుమార్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : స్థానికులకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సమయం హేమంత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన జిల్లాలో సుడిగాలి పర్యటన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7లోగా ఉత్తరాంధ్ర పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదుచేసుకోవాలన్నారు. విశాఖకు వాల్టేర్ డివిజన్‌తో కూడిన పూర్తిస్థాయి రైల్వే జోన్ మంజూరు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ఉత్తరాంధ్ర పూర్తిస్థాయి ప్యాకేజీ, విజయనగరం జిల్లా, శ్రీకాకుళం జిల్లాలను కేంద్రీకృతం చేసి రైల్వే విడిభాగాల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు.విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రభుత్వం గనులు కేటాయించి ప్రైవేటీకరణ చర్యలను ఆపాలన్నారు. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఉద్యోగాల నియామకాల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆవిధంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లేనిచో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, ఓబిసి, మహిళా రిజర్వేషన్లు కోల్పోతారని హేమంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేస్టేషన్ వద్ద ఉన్న పైడితల్లి అమ్మవారి ఆలయం నుండి శబరిమలై కు పాదయాత్ర చేస్తున్న అయ్యప్పలను, వివిధ కళాశాలల విద్యార్థులను కలిసి తనను గెలిపించాలని కోరారు.

కుమ్మపల్లిలో డ్రోన్ సర్వే ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో భూ సమగ్ర సర్వే చేపట్టేందుకు వీలుగా గ్రామ సర్పంచ్ నౌడు అరుణ శుక్రవారం డ్రోన్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ సర్వే అనంతరం గ్రామంలోని భూములపై సర్వ హక్కులు రైతులు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొగ్గశ్రీనివాసరావు, నౌడు శ్రీను, వేచలపు పైడం నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి చెవ్వేటి అప్పారావు, సచివాలయం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కె బాయ్ లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని రస్తాకుంటుబాయి సచివాలయం లో ఆధార్ కేంద్రాన్ని ఎంపీపీ శెట్టి పద్మావతి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం మంజూరై నటువంటి నిధులు తో సిసి రహదారులు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయనికి మంజూరైనటువంటి 20 లక్షల నిధులుకు గాను పొడి పంచాయతీకి 12 లక్షలు, ఆర్ .కె .బాయ్ పంచాయతీకి ఎనిమిది లక్షల నిధులతో సిసి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేవలం ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పనకు 20 లక్షల రూపాయలు సచివాలయానికి మంజూరు చేసి ప్రజలకు మరింత చేరువయ్యారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, జడ్పిటిసి జి. సుజాత, పొడి, ఆర్ కె బాయ్ సర్పంచులు ఎం.నుస్మిత, ఎ.సునీత, వైసీపీ నాయకులు కోటి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

దిశ,ఫోక్సో చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-పాచిపెంట: దిశా ఫాక్స్ చైల్డ్ మ్యారేజ్ వంటి చట్టాలపై ప్రజల అవగాహన పెంచుకోవాలని ఆ దిశగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పాచిపెంట ఎస్సై ఎంవి రమణ అన్నారు. మండలంలో గల పాంచాలి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఫోక్స్ దిశా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల చట్టాలపై అవగాహన పెంచుకొని వ్యసనాల బారిన పడకుండా ఉండాలని కోరారు. మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మన ఊరు మన పోలీస్ కార్యక్రమం పాంచాలి గ్రామంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఫోక్సో, చైల్డ్ ,మ్యారేజ్, దిశ కల్తీ మద్యం, మాదకద్రవ్యాలు, దొంగతనాలు, రహదారి భద్రత, శాంతి భద్రతలు, ఐటి మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలూరు సీఐ ధనుంజయ్ రావు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఇకనైనా కక్ష సాధింపు చర్యలు వీడాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బీసీల అభ్యున్నతికై, వారి సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు ఈ ప్రభుత్వం కోసం కనువిప్పు చేస్తున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిని అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం, ఏం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో అర్ధరాత్రి పూట పోలీసులు బలగాలతో వెళ్లి అయ్యన్నపాత్రుడు కుటుంబం పై ఇంత దారుణంగా ప్రవర్తించడం వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు అరెస్టులురామరాజ్యం అని చెప్పుకునే తిరిగే మీరు రావణ రాజ్యాంగ తయారుచేశారు. రాష్ట్రాన్ని అయ్యన్నపాత్రుడు అరెస్టును ఖండిస్తూ గురువారం మండల పార్టీ అధ్యక్షులు నర్సిపల్లి వెంకట నాయుడు, ఎక్స్ ఎంపీపీ నర్సిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెరుమాలి సెంటర్లో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు యువత మహిళలు పాల్గొన్నారు. అయ్యన్నని వెంటనే విడుదల చేయకపోతే మరింత తెలుగుదేశం పార్టీ తరఫునుంచి నిరసనలు ఉధృతం చేస్తాం అని తెలియజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ భూమిపూజ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కుమ్మపల్లి సచివాలయ శివారు గ్రామమైన కేఆర్ పేటలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు భూమి పూజ నిర్వహించారు. మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో పిలకాన బంద నుండి కోనాం గట్టు వరకు ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎంపీపీ ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెలుబోని ముసలి నాయుడు ,మాజీ సర్పంచ్ అలబోని పైడిబాబు ,గ్రామ ఉపసర్పంచ్ మురుకుర్తి రామకృష్ణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కిల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయ సిబ్బందికి నిర్వాహలకు సూచించారు .పథకం అమలులో ఏమాత్రం లోపాలున్న చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజనులకు అనాధవృద్ధులకు దుప్పట్లు హెల్త్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డా.మంచిపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని డొకశీల గిరిజన గ్రామంలో వృద్ధులకు, గిరిజనలకు దుప్పట్లు హెల్త్ కిట్స్ చీరలు, రడీమెడ్ దుస్తులు పంపిణిచేసారు. అనంతరం డా.మంచిపల్లి శ్రీరాములు మాట్లాడుతూ పేదలకు గిరిజనలకు ఇండియన్ రెడ్‌క్రాస్ ఎప్పుడు సహాయ సహకారములు అందజేస్తుందని తెలియజేయటం జరిగింది. కార్యక్రమంలో పార్వతీపురం రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామక్రిష్ణ, తాడ్డిరమేష్ జిల్లా కో-ఆర్డినేటర్ సీరియల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక భద్రతకై నిరసన దీక్ష చేపట్టిన జనసైనికులు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇంటివద్ద అనుమానస్పద వ్యక్తులు, వాహనాలు ఉండటాన్ని నిరసిస్తూ.. పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకమైన భద్రతను కల్పించాలని కోరుతూ విజయనగరం కలెక్టరేట్ కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామ కృష్ణారావు(బాలు), జనసేన యువనాయకులు లోపింటి కళ్యాణ్, పొట్నూరు చందు, కందివలస సురేష్, కనిసెట్టి రామకృష్ణ, రోయ్య రాజు, ఎంటి రాజేష్,పవన్, బత్తుల చందు, జీవ, పార్టీ సీనియర్ నాయకులు లాలి శెట్టి రవితేజ శాంతియతంగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ ప్రజల్లో జనసేన, పవన్ కళ్యాణ్ కు పెరుగుతున్న ప్రజాదరణ చూడలేకే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి నీచమైన, దిగజారుడు రాజకీయాలకు తెరలేపిందని, ఇటువంటి నేరపూరిత వ్యక్తులను శిక్షలు అమలుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేయటం వల్ల నేరాలు పెరుగుతున్నాయని దుయ్యబట్టారు. పవన్ వంటి నాయకుడుపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందని హెచ్చరిస్తూ పవన్ కళ్యాణ్ కు బుల్లెట్ ప్రూఫ్ వాహనం, జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను ఏర్పాటు చేయాలని కోరారు. మరోనాయకులు త్యాడ రామ కృష్ణారావు(బాలు) మాట్లాడుతూ రాష్ట్రంలో ఐతే రెడ్లరాజ్యం లేదా ఖమ్మరాజ్యం ఉండాలనే బిసి నాయకులను అణగదొక్కాలని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని, రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ ను తాకాలంటే ముందు మా జనసైనికులను దాటి వెళ్లాలని హెచ్చరించారు.

దీక్షకు మద్దతుగా వీరమహిళలు

ఈ నిరసన దీక్షా శిబిరానికి మద్దతుగా ఉత్తరాంధ్ర వీర మహిళ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్, గంట్లాన పుష్పకుమారి, రాష్ట్ర గిరిజన నాయకులు, జనసేన నాయకులు తుమ్మి అప్పలరాజు దోర, పార్టీ నాయకులు రౌతు సతీష్ కుమార్, గజతినగరం నియోజక వర్గం నాయకులు మర్రాపు సురేష్, చీపురుపల్లి నియోజకవర్గం నాయకులు జమ్ము ఆదినారాయణ, సీనియర్ నాయకులు, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం అధ్యక్షుడు కోయ్యాన లక్ష్మణ్ యాదవ్, మిడతాన రవికుమార్, ఎర్నాగుల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలకు జీతాలివ్వలేం

-చేతులెత్తేసిన సర్పంచులు -ఏంపీపీ ఎంపిడిఓలకు వినతిపత్రాలు

విశాలాంధ్ర-వేపాడ: జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన రేఖా నంబర్ 311/2021/ ఎ5-ఎ6 (27.10.2022) ప్రకారం క్లాప్ మిత్రలకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి జీతాలు చెల్లించ లేమని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగివెంకటరావు సారథ్యంలో శుక్రవారం సర్పంచులందరూ తీర్మానం చేసి ఎంపీపీ దొగ్గసత్యవంతుడు, ఎంపిడిఓ కార్యాలయం సూపరెండెంట్ ప్రకాశరావులకు వినతి పత్రాలు సమర్పించారు.అన్ని గ్రామపంచాయతీలలో ఇదివరకే అనేక తీర్మానాలు చేసి కొన్ని పనులు పూర్తి చేయగా ఇంకా కొన్ని పనులు పూర్తి చేయాల్సి ఉన్నందున డిపిఓ ఆదేశాల మేరకు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి సెప్టెంబర్ వరకూ ఆరు నెలలజీతాలు తాము చెల్లించ లేమని సర్పంచులు ఆ వినతి పత్రాలలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు చేసిన చేయాల్సిన పనులుకే 15వ ఆర్థికసంఘం నిధులు చాలకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాలలో పారిశుధ్యంతో పాటు తాగునీటి సరఫరా విద్యుత్ సౌకర్యం విద్యుత్ బకాయిలు కాలువల్లో పూడికతీతలు, ప్రాథమిక ఆరోగ్యం తదితర సమస్యలతో సతమతమవుతున్నందున సర్పంచులకు గుదిబండగా మారిన డిపిఓ ఆదేశాలు తక్షణమే వెనక్కు తీసుకునేలా ఎమ్మెల్యే, జిల్లాపరిషత్ చైర్మన్ల దృష్టికి ఎంపిడిఓ ఎంపీపీలు తీసుకుపోవాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.

రైతులను అన్నివిధాల ఆదుకుంటాం

జిల్లా వ్యవసాయ సంచాలకులు రామారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లావ్యాప్తంగా ఉన్న రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని జిల్లా వ్యవసాయ సంచాలకులు వి టి రామారావు అన్నారు. ప్రస్తుతం ఈ కె వి సి విషయంలో గతంలో కంటే మెరుగైన స్థితిలో ఉన్నామని సెప్టెంబర్ ,అక్టోబర్ నెలలో కురిసిన వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. ఈ వర్షాల కారణంగా వరి 2000 ఎకరాలు, మొక్కజొన్న 40 ఎకరాలు ప్రతి 4 0 ఎకరాలకు నష్టం వాటిల్లిందన్నారు. నష్టపోయిన రైతులకు వరికి 15 వేల రూపాయలు, మొక్కజొన్నకు 12,500 ప్రతి 15 వేల రూపాయలు ఎకరాకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సుమారుగా 400 మంది రైతులకు పంట నష్టం వాటిల్లిందన్నారు. అదే విధంగా ఇటీవల రైతులకు అధునాతన రీతిలో పంటల పండించే పద్ధతులు తెలుపుతున్నామన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఈనెల ఐదు నుండి 45 రోజుల్లోగా వారికి అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సరికొత్తగా డ్రోన్ టెక్నాలజీతో రైతులకు పంటలు పండించేందుకు అవకాశం ఉందన్నారు ప్రతి మండలానికి మూడు డ్రోన్ కేటాయిస్తున్నామన్నారు. 6 నుండి 10 లక్షలు వీటికి ఖర్చు అవుతుందని వ్యవసాయ శాఖ తరపున 40 శాతం రాజకీయ ఇవ్వడం జరుగు తుందని డిసిసిబి ద్వారా 50 శాతం లోన్ రైతు 10 శాతం చెల్లించాలన్నారు. వీటిని డిసెంబర్ నెల ఆఖరిలోగా రైతులకు మనుగడలోనకు తీసుకువస్తున్నా మన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పంటల దిగుబడి గతంలో కంటే ఎక్కువగా ఉందన్నారు.

సచివాలయ ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసురావు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో నెమలాం గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం సాయంత్రం జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసురావు, ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన్నప్పలనాయిడు, తెర్లాం ఎంపిపి నర్సుపల్లి ఉమాలక్ష్మి, జెడ్పీటీసి గర్భాపు లూర్థు, ఆ గ్రామ సర్పంచ్, ఎమ్పీటీసి హాజరై గ్రామ సచివాలయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారితో పాటు భాడంగి, బొబ్బిలి, మొరకముడిదాం, రామభద్రాపురం ఎంపీపీలు పాల్గొన్నారు. అనంతరం భహిరంగ సభలో ఎమ్మెల్యే చిన్నప్పలనాయిడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో తిరిగేటప్పుడు మన గ్రామంలో ప్రజలకి నవరత్నాలలో భాగంగా ఇచ్చిన హమీ ప్రకారం నెరవేర్చడం జరుగుతుంది అని,గ్రామ పంచాయితీలలో సచివాలయం, రైతుభరోషా కేంద్రం ,వైద్య శిభిరం,అంగణవాడీ కేంద్రం నిర్మించడం జరిగింది అని అన్నారు,ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఈ సభను ఉద్దేశించి జిల్లా జెడ్పీ చైర్మన్ శ్రీనువాస్ మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ ప్రజలకు ఎంతో మెరుగైన పాలన అందిస్తుందని, విద్యాదీవెన, రైతు భరోషా ,వైఎస్సార్ గృహ నిర్మాణం మంచి కార్య క్రమాలు చేస్తూ పేదవాళ్ళకి తన కాళ్ళ మీద నిలబడేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయూత ను అందిస్తున్నారని అన్నారు. సమావేశంలో వివిధ గ్రామాల నుంచి అధికార ప్రతినిధులు, వైఎస్సార్ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి సంఘం ఏ గ్రేడ్ లో ఉండేలా చూడాలి

విశాలాంధ్ర-గజపతినగరం: ప్రతి సంఘం ఏ గ్రేడ్ లో ఉండాలని సమన్వయకర్త లక్ష్మనాయుడు అన్నారు. శుక్రవారం గజపతినగరం మహిళా సమైక్య కార్యాల యంలో కమ్యూనిటీ ఆడిటర్స్ కు రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోగల అన్ని మండలాల్లో ఉన్న సంఘాలకు అంతర్గత ఆడిట్ నిర్వహించి వారిలో ఆర్థిక అక్షరాస్యత కల్పించాలన్నారు. ఇప్పటివరకు వారు నిర్వహించిన లావాదేవీలపై స్పష్టత వచ్చేటట్లు ప్రతి సంఘం సభ్యురాలు ఆ సంఘంపై యాజమాన్యం ఉండేటట్లు సంఘం నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ అనంతరం కమ్యూనిటీ ఆడిటర్స్ ప్రతి గ్రామంలో ఆరు రోజుల వరకు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. గజపతినగరం మండలం ఏపిఎం జగదీష్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆడిట్ వ్యూహం ఆశిస్తున్న ఫలితాలు విధులు బాధ్యతలు క్షేత్ర పర్యటన కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. సిసి భాస్కరరావు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఈ పి ఎ పి యం ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు

పశుగ్రాసవిత్తనాలను సద్వినియోగ పర్చుకోవాలి

పిఏసిఎస్ అధ్యక్షులు వేచలపు రామమూర్తినాయుడు.

విశాలాంధ్ర-వేపాడ : పాడి ఉత్పత్తినిగణనీయంగా పెంచుకునేందుకు వీలుగా పాడి రైతులు ప్రభుత్వం రాయితీ పై అందిస్తున్న పశుగ్రాస విత్తనాలను సద్వినియోగ పర్చుకోవాలని పిఏసిఎస్ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తి నాయుడు అన్నారు. మండలంలోని నీలకంఠరాజ పురం రైతు భరోసా కేంద్రంలో రైతులకు మొక్కజొన్న కాకికొన్న బొబ్బర్లు తదితర పశుగ్రాస విత్తనాలను రాయితీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని రైతులంతా వరి కోతలు అనంతరం పొలాల్లో చల్లాలని తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి పర్చి అధిక ఆదాయం పొందగలరన్న ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన గుడిపాల సర్పంచ్ బోజంకి రాము నాయుడు, నీలకంఠ రాజపురంఉప సర్పంచ్ కండి పల్లి పెద నాయుడు, రైతు భరోసా కేంద్రంఅసిస్టెంట్ ప్రసాద్ గోపాలమిత్ర బొజంకి సింహద్రప్పడు , గోకెడ వెంకట రావు, రైతులు పాల్గొన్నారు.

కే.జి.పూడిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

విశాలాంధ్ర-వేపాడ: ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ లో భాగంగా కొండ గంగుపూడిలో శుక్రవారం వైద్యాధికారి రమాదేవి ఆధ్వర్యంలో వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ కొండగంగుపూడి సచివాలయం పరిధిలో 60 మంది రోగులకు వైద్యం అందించినట్లు తెలిపారు. ఐదుగురుకు జ్వరాలు గుర్తించినట్లు తెలిపారు.ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా వైద్యాధికారి, సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలకు నెలలో రెండు సార్లు వెళ్తున్నామని, వైద్యంతోపాటుగా ఆరోగ్య శ్రీ సేవలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యాధికారి కిరణ్ ఎంఎల్పి సత్య, ఎఎన్ఎం అప్పయ్యమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వంటషెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ రఘురాజు భూమిపూజ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు-నేడు పథకం క్రింద మంజూరైన రూ.68.00 లక్షల విలువ గల పనుల్లో భాగంగా రూ.5.00 లక్షల విలువతో చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకం వంటషెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఐ. సుధారాజు, సర్పంచ్ సరోజిని, ఎంపీటీసీ లక్ష్మి, గ్రామపెద్దలు బొజంకి గోవింద, ఎం.సోంబాబు, జెడ్పీ హైస్కూలు హెచ్.ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కాలువను పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో గల పెదమానాపురం సంత తోట వద్ద ఇరిగేషన్ కాలువను పూడ్చి రోడ్ అభివృద్ధి చేస్తున్నారని జడ్పిటిసి రౌతు రాజేశ్వరి మరియు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఇన్చార్జి తాసిల్దార్ రమేష్ పరిశీలించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఏఈలు వచ్చి పరిశీలించిన అనంతరం పనులు చేపట్టాలని అంతవరకు పనులు నిలిపివేయాలని ఆదేశించారు. ఏడంపుల గెడ్డ నుండి నిమ్మాది కట్టు ఛానల్ ద్వారా జగ్గరాజు చెరువు, తో పాటు అనుబంధ చెరువులుకు సాగునీరు ప్రవహించి సుమారు 1500 ఎకరాలు సాగుకు ప్రధాన నీటి వనరు కాలువను పూడ్చివేయడం ఏమిటని? గ్రామానికి చెందిన ఆయుకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమాజ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బాధ్యతను నెరవేర్చాలి

సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమాజ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బాధ్యతను నెరవేర్చాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్ఎంలు, ఆశాలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల్లో పనిచేసే ఏఎన్ఎంలు వారి ఆధ్వర్యంలో పనిచేసే ఆశాల మధ్య సమన్వయం ఎంతో కీలకమైనదని, వారిరువురు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తలుగా ఉండాలన్నారు. వారు తల్లి, శిశు ఆరోగ్యంతో పాటు కుటుంబ నియంత్రణ సేవలు, ఆరోగ్యం, పోషకాహార విద్య, పర్యావరణ పరిశుభ్రత నిర్వహణ కోసం ప్రయత్నాలు, అంటు వ్యాధుల నియంత్రణ కోసం రోగనిరోధకత, చిన్న గాయాలకు చికిత్స, అత్యవసర విపత్తులలో ప్రథమ చికిత్స వంటివాటిలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. రవాణా సౌకర్యం తక్కువగా ఉండే కొండలు, గిరిజన ప్రాంతాలవంటి మారుమూల ప్రాంతాల్లో ఏఎన్ఎంలు మహిళలకు ఇంటి ప్రసవాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆశాలు గర్భిణీ స్త్రీలను తనిఖీల కోసం ఏఎన్ఎం వద్దకు తీసుకు రావాలని, కుటుంబ నియంత్రణపై కౌన్సెలింగ్ జరిగేలా చూసి, పిల్లలందరూ ఏఎన్ఎం నిర్వహించే ఇమ్యునైజేషన్ సెషన్‌లకు హాజర య్యేలా చర్యలు తీసుకోవాలని, ఏఎన్ఎంలు గ్రామానికి మధ్య వారధిగా పనిచేయాల్సిన బాధ్యత ఆశాలదేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు, జెడ్పీటీసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, కొట్టాం పీహెచ్సీ వైద్యాధికారి ఎం.ఫణీంద్ర, సీహెచ్ఓ తారక్, ఏ.ఎస్.ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైయస్సార్సీపీ విజయానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలో బాడంగి మండలం గజరాయనివలస గ్రామానికి చెందిన సుమారు 12 కుటుంబాలు గ్రామ మాజీ సర్పంచ్ మూధడ్ల సత్యం నాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయనికి విచ్చేసి శుక్రవారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైస్సార్సీపీ చేరారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమయ్యి స్వచ్ఛందంగా పార్టీలో చేరమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని ప్రజలు అదే విశ్వాసంతో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన అన్నారు. పార్టీలో చేరిన పూడి చిన అప్పల నాయుడు పూడి పాపా రావు పూడి అప్పల నాయుడు, పూడి సింహా చలం, పూడి శ్రీనివాస రావు, పూడి అప్పలస్వామి, పూడి లక్ష్మం నాయుడు,పూడి శంకర్రావు, పూడి కృష్ణం నాయుడు కేతిరెడ్డి ఈశ్వరరావు, పూడి రామకృష్ణ. గుణుపూర్ తిరుపతిరావులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, మూధడ్ల భాస్కరరావు, పూడి జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పట్టభద్రుల నమోదు కేంద్రం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పట్టణంలో స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో పట్టభద్రుల సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఓటు హక్కు నమోదు కేంద్రం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల నమోదు కేంద్రానికి శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఎస్.కోట మేజర్ పంచాయతీ తరపున సర్పంచ్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో పట్టభద్రులకు సౌలభ్యం కోసం ఓటర్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోషి కుమారి మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పంచాయతీ తరపున ఏర్పాటు చేసిన ఓటు హక్కు నమోదు కేంద్రం ఏడవ తారీఖు వరకు కొనసాగించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటు హక్కు నమోదు కేంద్రానికి వచ్చిన పట్టభద్రులకు ఓటుహక్కు నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఓటు నమోదు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచనల మేరకు ఎస్ కోటలో ఉప సర్పంచ్ మోపాడ కుమార్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. తమ తమ వార్డులలో ఇంటింటికి వెళ్లి ఎవరైతే అర్హులైన పట్టభద్రులు ఉన్నారో వారి దరఖాస్తులు సేకరించి ఎస్.కోట పంచాయతీ ఈఓ పాత్రోకు శుక్రవారం అంద జేశారు. పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఏపి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ను అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించడానికి బాధ్యతగా కృషి చేస్తున్నామని ఎస్.కోట మేజరు పంచాయతీ ఉప సర్పంచ్ మోపాడ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మజ్జి శేఖర్, చింతల సత్యవతి, నారాయణమూర్తి, కోసూరి భారతి, పాపా రావు, బొబ్బిలి ఎర్నమ్మ, పొడుగు సంతోష్, గనివాడ శ్రీను, ఎలమంచిలి అప్పలసత్యం, కొఠాని ఈశ్వరి, ఎలమంచిలి అప్పారావు, వేమలి సావిత్రీ, వేమలి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏల్.కోటలో వైసిపి నియోజకవర్గస్థాయి సమావేశం

మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గిబాబు

విశాలాంధ్ర-వేపాడ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం లక్కవరపుకోట మండలంలోని ఏల్.కోటలోని శ్రావణి కల్యాణ మండపంలో వైఎస్సార్ పార్టీ సమావేశం నిర్వహిం చడం జరుగుతుందని మండలపార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గిబాబు తేలిపారు.ఈ నియోజకవర్గం స్థాయి పార్టీ సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలో గల ఎంపీపీ జెడ్పీటీసీలతో పాటు కార్పొరేషన్ చైర్మన్లు గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఈ సమా వేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

నిజాయితీకి మారుపేరు గణపతి

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని భూదేవి పేట గ్రామానికి చెందిన పడాల గణపతి, మేకర అప్పారావు కలసి తమ బండికి పెట్రోల్ కొట్టడానికి స్థానిక పెట్రోల్ బంకు కు వెళ్లగా అక్కడ వారికి 60 వేల రూపాయలు నగదు దొరకగా వారు వెంటనే భూదేవి పేట సర్పంచ్ కనకల సుబ్రమణ్యం ద్వార గజపతినగరం సిఐ కి తెలుపగా అప్పలనాయుడు దర్యాప్తు చేసి డబ్బు పోయిన వ్యక్తి ఒక ఆటో డ్రైవర్ అని గుర్తించి అతన్ని పిలిచి పోగొట్టుకున్న 60 వేల రూపాయలను అప్పగించడం జరిగింది. నీతి నిజాయితీని నిరూపించుకున్న గణపతి అప్పారావు లను సిఐ అప్పలనాయుడు, ఎస్సై సిహెచ్ గంగరాజు అభినందించారు

శాఖాంబరుడిగా దర్శనమిచ్చిన శ్రీవేంకటేశ్వరస్వామి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పట్టణంలోని గాయత్రీ దేవి ఆలయంలో కొలువుదీరిన శ్రీవెంకటేశ్వర స్వామి శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా శాఖాంబరుడిగా దర్శనమిచ్చారు. అర్చకులు డి.సురేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు శాఖాంబరునిగా ఉన్న దేవతా మూర్తులను దర్శించుకున్నారు.

సుడిదోమపై రైతులకి అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం: భాడంగి: భాడంగి మండలంలో శుక్రవారం రేజెరు రైతుభరోసా కేంద్రం వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ నిర్వహించారు. ప్రస్తుతం వరీ పంటలో ఉధృతి ఎక్కువగా వున్న సుడిదోమ మీద రైతులకి అవగాహన కల్పించి వాటి నివారణకై చేయాల్సిన యాజమాన్య పద్ధతులు మందులు సిఫార్సు చేశారు.వరి కోత అనంతరం అపరాలు సాగుకై పెసర విత్తనాలు ఆర్ బీకే లలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని కావల్సిన వారు ఆధార్,1బి, ఫోన్ నంబర్ పట్టుకుని వచ్చి కిలో రూ.81 చొప్పున పొందాలని కోరారు. అనంతరం వైస్ ఎంపీపీ బి. రమేష్,ఏఏబీ చైర్మన్ బి. అప్పలనాయుడు చేతుల మీదుగా రైతులకి పెసలు విత్తనాలు పంపిణీ చేసారు.

ఆలయాల్లో ఏకాదశి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఏకాదశి సందర్భంగా రామాలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదేశ్వరరావు, ద్వారపురెడ్డి ధనంజయ, మండల టిడిపి అధ్యక్షులు దొగ్గ మోహన్ రావు, పట్టణ టిడిపి అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాట్లా డుతూ భక్తులందరూ లోక కళ్యాణం కోసం ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తుంటారని అదేవిధంగా రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో కలిగి ఉండాలన్నారు అదేవిధంగా అన్ని గ్రామాల్లో ఉదయం నుంచి ఉదయం నుంచే భక్తులు బారులు తీరి పూజలు చేసి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అందరూ భక్తి భావం కలిగిఉండాలని ఐకమత్యంతో ఉండాలని ఒకరినొకరు సహాయ సహకారాలు ఇచ్చిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.